:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (21.11.2020)

**01.** పల్లవి :

షోడశ కళానిధికి షోడశోపచారములు ।
జాడతోడ నిచ్చలును సమర్పయామి ॥ ॥ షోడశ ॥

**02.** చరణం :

అలరు విశ్వాత్మకునకు ఆవాహనమిదె సర్వ- ।
నిలయునకు ఆసనము నెమ్మినిదే ।
అల గంగాజనకునకు అర్ఘ్యపాద్యాచమనాలు ।
జలధి శాయికిని మజ్జనమిదె ॥ ॥ షోడశ ॥

**03.** చరణం :

వరపీతాంబరునకు వస్త్రాలంకారమిదె ।
సరి శ్రీమంతునకు భూషణములివె ।
ధరణీధరునకు గంధపుష్ప ధూపములు ।
తిరమిదే కోటి సూర్యతేజునకు దీపము ॥ ॥ షోడశ ॥

**04.** చరణం :

అమృత మథనునకు అదివో నైవేద్యము ।
గమిచంద్రనేత్రునకు కప్పురవిడెము ।
అమరిన శ్రీ వేంకటాద్రిమీది దేవునకు ।
తమితో ప్రదక్షిణాలు దండములు ఇవిగో ॥ ॥ షోడశ ॥

- - -